## ప్రకృతి వాకిలి.. వరంధ లోగిలి..

కొన్ని దారులు అంతే... జీవనయానంలో ఒక్కసారైనా ఆ బాటలో సాగాలనిపిస్తుంది. ఒక్కసారి ఆ తొవ్వ తొక్కినా జీవితకాలం జ్ఞాపకంగా మిగిలిపోతుంది. సహ్యాద్రి పర్వతాల్లోని వరంధ ఘాట్ అచ్చంగా అలాంటి మార్గమే! ఈ రాస్తాలో పచ్చచీర కట్టుకున్న కొండలు, చిమ్మచీకటి హత్తుకున్న లోయలు, వీటి మధ్యలో కనుమల చలిగాలికి వంకర్లు తిరిగిన సడక్‌లు.. తారసపడతాయి. ఇవి చాలవన్నట్టు కమ్ముకొచ్చే మేఘాలు కుమ్మరించే వర్షధారలు, ఆపై చిటారుకొండ నుంచి దూకే జలపాతాలు.. ముచ్చటగొలుపుతాయి. ఒక్క ముక్కలో చెప్పాలంటే అందాల ప్రకృతికి వాకిలిలా దర్శనమిస్తుంది వరంధ ఘాట్. మహారాష్ట్రలోని షిర్వాల్ నుంచి మహాద్ వెళ్లే రూట్లో ఈ పచ్చలపేరు కనువిందు చేస్తుంది.

